# ప్రతిబింబం

**అతడు** నడుస్తున్నాడు.

అతని బట్టలు మాసిఉన్నాయి. తల చెదిరిఉంది. గడ్డం పెరిగి ఉంది.

అతనిలో ఏదో ఆవేశం క్షణ క్షణానికీ పెల్లుబుకుతున్నది. ఉద్రిక్తుడై పోతున్నాడు. ముఖ కవళికలు మారిపోతున్నాయి. కళ్ళు జ్యోతుల్లా వెలుగుతున్నాయి. నరాలు బలాన్ని పోసుకుంటున్నాయి. కాళ్ళు వేగంగా నడుస్తున్నాయి.



*మనిషిని పోలిన మనుషులు ఉంటారో, ఉండరో: సమస్యను పోలిన సమస్యలు మాత్రం ఉంటాయి. కాని వాటిని ఎదుర్కొనడంలో మనుషులు ప్రదర్శించే భావాలలో అనంతమైన వైవిధ్యం ఉంటుంది.*

చీకటి రక్కసి కోరలు విప్పి వెలుగును మ్రింగుతున్నది. నగ్నంగా విలయనృత్యం చేస్తున్నది.

దూరంగా, ఊరిబయట, మసకచీకట్లో, పూర్ణ గర్భిణిలా మెల్లగా ప్రవహిస్తున్నది జీవ నది. ప్రియునికోసం ఎదురుచూచే అభిసారిక లాగా నదిపై కట్టబడిన వంతెన నిశ్చలంగా నిల్చుని ఉంది.

అతడు తిన్నగా వంతెనవద్దకు చేరుకున్నాడు. అప్పటికే చీకటి రక్కసి ప్రపంచాన్ని పూర్తిగా ఆక్రమించుకుంది. అతడు వంతెన పిట్టగోడ వద్ద నిల్చుని, ముందుకువంగి క్రిందికి చూచాడు. నురుగులు కక్కుతూ, సుళ్లు తిరుగుతూ పరుగులు తీస్తున్నది నది. తన చల్లని చేతులు చాచి చిరునవ్వుతో ఆహ్వానిస్తున్నది. తనలాటి అభాగ్యు లెంతమందికి తన హృదయంలో చోటిచ్చిందో ఆ నదీమతల్లి! ఎందరి దుఃఖితుల దుఃఖాన్ని దూరం చేసిందో! ఎందరి బాధలను బాపిందో! తనలాటి చరిత్రహీనులకు, అల్ప జీవులకు, బాధాసర్పదష్టులకు ఆ తల్లి చల్లని హృదయంలో తల దాచుకోవడంకంటే గత్యంతరం లేదు. ఈ ప్రపంచంలో తమకు చోటు లేదు.

ఇప్పుడతని ముఖంలో బాధ లేదు; భయం లేదు. గాంభీర్యం కదం తొక్కుతున్నది.

* * *

అతని పేరు మాధవరావు. అతని తల్లి పేరు మోహనాంగి! ఆ పేరు స్ఫురణకు రావడం ఆలస్యం, అతని గుండెలు బరువెక్కుతాయి. నవనాడులూ క్రుంగిపోతాయి. కళ్లు తిరిగి పోతాయి. భూమ్యాకాశాలు తల్లక్రిందు లవుతాయి. ముచ్చెమటలు పోస్తాయి. అయి తేనేం? ఆమే అతని తల్లి. రక్తమాంసాలు పంచి, నవమాసాలు మోసి, తన పుట్టుకకు కారణభూతురాలయిన వ్యక్తి.

అతనికి తన తల్లెవరో తెలుసు. కానీ, తండ్రెవరో తెలీదు. అసలు, తన తండ్రెవరో తన తల్లికి సైతం తెలీదేమో! ఆమె తన తండ్రి ఫలానా అని ఎప్పుడూ తనతో చెప్పలేదు. ఆమె తనకు తల్లయితే కావచ్చు. కాని ప్రపంచానికి వేశ్య! శరీరాన్ని అమ్ముకునే కులట! విలాస పురుషుల కామతృష్ణను తీర్చే కామధేనువు!

తనకు ప్రపంచమంటే ఏమిటో తెలిని రోజుల్లో తల్లి తన పమిటచాటున పెంచింది. ప్రపంచమంటే ఏమిటో తెలుసుకునే వయసులో తనే ప్రపంచానికి దూరంగా జరగ సాగాడు. అందరూ తన్నెందుకలా వింతగా చూస్తారో, తన్ను చూచి ఎందుకలా నవ్వు కుంటారో, హేళనగా మాట్లాడతారో, గుసగుస లాడుకుంటారో ప్రథమంలో అతనికి అర్థమయ్యేది కాదు. అమ్మ నడిగితే చెప్పేది కాదు. అమ్మ, దాసదాసీలు, ఇంటికి వచ్చేవాళ్లు —వీళ్లే అతనికి ప్రపంచం. స్కూల్లో అతడిని అందరూ అసహ్యించుకునేవాళ్లు; అతనితో ఎవరూ స్నేహం చేసేవారుకారు.

అతనికి వయసు ముదిరేకొద్దీ, పరిస్థితులు అర్థమయ్యేకొద్దీ గుండెలు బరువెక్కసాగినాయి. మనుషులంటే భయం, ప్రపంచమంటే రోత పెరగసాగినాయి. ఎప్పుడూ ఏకాంతాన్నే వాంఛించేవాడు. దిగులుగా, పరధ్యాన్నంగా గడిపేవాడు.

స్కూలుఫైనల్ పూర్తయింది. కాలేజీ చదువుకోసం ఆ ఊరికి చాలా దూరంలో ఉన్న ఓ పట్టణాన్ని కోరుకున్నాడు. అతని మానసికావస్థను అర్థంచేసుకున్న తల్లి అతని మాటకు అడ్డు చెప్పలేదు. కాలేజీలున్న పట్టణాలు తమకు సమీపంలో ఉన్నవన్నీ త్రోసివేసి, ఎక్కడో ఉన్న ఆ పట్టణానికి వెళతానని అత డెందుకన్నాడో ఆమెకు అర్థమైంది.

మాధవరావు ఆ ఊరు చేరుకున్నాడు. ఈ కన్నుగానని దేశంలో, ఈ అపరిచిత వ్యక్తుల మధ్య ఊపిరి పీల్చుకునేందుకు వ్యవధి చిక్కిందనీ, స్వేచ్ఛగా, హాయిగా, అందరిలాగే బ్రతక వచ్చుననీ సంతోషించాడు. అతని అంచనా తప్పుకాలేదు.

స్నేహితులతో కలిసిమెలసి తిరగడం అలవాటు లేకపోవడంమూలాన మొదట్లో కొన్ని ఇబ్బందిగానే ఉండేది. కాని ఆ జీవితానికి అలవాటుపడ్డం అట్టే కష్టమనిపించలేదు. కొత్త వాతావరణంలో, కొత్త జీవితం హాయినీ, ఆనందాన్నీ ప్రసాదించసాగింది. అందరిలాగా తనూ బ్రతకగలుగుతున్నందుకు మనసులోనే ఎంతగానో మురిసిపొయ్యేవాడు.

అతడు ఏకాంతంలో ఉన్నప్పుడూ, తల్లి జ్ఞాపకం వచ్చినప్పుడూ మాత్రం దిగులుతెరలు జీమూతాల్లా ముసురుకునేవి. ఆ దెబ్బనుంచి తేరుకునేందుకు ఎంతో మనోబలం కావలసి వచ్చేది. సెలవుల్లో కూడా తల్లి వద్దకు వెళ్లేవాడు కాడు. తల్లికూడా అతడిని బలవంత పెట్టేది కాదు.

సంవత్సరం పూర్తయింది.

పరీక్షలు కాగానే సెలవులిచ్చారు. విద్యార్థు లందరూ తమ తమ ఊళ్లకు వెళ్లినా మాధవరావు మాత్రం ఎక్కడికీ వెళ్లలేదు. గదిలోనే ఉండిపొయ్యాడు. తోడెవరూ లేకపోవడంమూలాన ఏమీ తోచేదికాదు. కొంతసేపు పాఠ్య పుస్తకాలతో, మరికొంతసేపు కథా సాహిత్యంతో కాలాన్ని గడిపేవాడు. మరీ తోచనప్పుడు ఏ సినిమాకో, షికారుకో వెళ్లేవాడు.

**వి. ఎస్. చెన్నూరి**

ఆరోజు సాయంత్రం ఏమీ తోచకపోతే సినిమాకు వెళ్లాడు. సినిమా విడిచిపెట్టిన తరువాత దగ్గర్లోనే ఉన్న ఓ హోటల్లో భోజనం చేసి గదికేసి బయలుదేరాడు.

మెల్లగా కాళ్లీడ్చుకుంటూ నడుస్తున్నాడు. చూస్తూండగానే ఆకాశం మేఘావృతం కావడం, చిటపట చినుకులతో ప్రారంభించి కుంభవృష్టిగా మారడం జరిగింది. మాధవరావు తలదాచుకునేందుకు పక్కనే ఉన్న ఓ యింటి వంచన చేరుకున్నాడు. గాలి రివ్వురివ్వున వీస్తున్నది. వానజల్లు మాధవరావు పాంటును తడుపుతున్నది. మాధవరావు అరుగుమీదికెక్కి ఓ మూల నక్కి నిల్చున్నాడు. కాని ప్రయోజనం కనిపించలేదు. వానజల్లు అతనిమీదికే విసురుతున్నది. చలిగాలి ఎముకల్ని కొరికివేస్తున్నది. మాధవరావుకు ఏం చెయ్యాలో తోచలేదు. ఇంతలో ఇంటి తలుపు తెరుచుకుంది. మాధవరావు అటు తిరిగాడు.

"ఎవరక్కడ?" అన్నదో గొంతుక.

మాధవరావుకు ఏం జవాబు చెప్పాలో తోచలేదు. తలుపు బార్లా తెరుచుకుంది. దీపం వెలుతురు మాధవరావుమీద పడింది.

"ఎవరు? మాధవరావుగారా? అలా నించుండి పోయారేం? లోపలికి రండి!" అంది తలుపు తెరిచిన అమ్మాయి.

ఆ గొంతుకను ఎక్కడో విన్నట్టనిపించింది మాధవరావుకు. కాని దీపానికి ముందు నిల్చుని ఉండడం వల్ల ఆమె సరిగా కనిపించడంలేదు.

"అదేమిటండీ! నేనే—సావిత్రిని. లోపలికి రండి!' అంటూ ఆమె ముందుకు నడిచింది.

ఇంతలో ఆ అమ్మాయి నాన్నగారు "ఎవరమ్మా అక్కడ?" అంటూ అక్కడికి వచ్చారు.

"నా క్లాస్‌మేట్ మాధవరావుగారు, నాన్నా. సినిమాకి వెళ్లారు కాబోలు! ఇంటికి వెళుతోంటే వర్షం వచ్చి ఉంటుంది......"

"అలాగా? అదేమిటబ్బాయ్! అక్కడే నించుండి పోయావ్? లోపలికి రా బాబూ!" అంటూ ఆ అమ్మాయి తండ్రి సీతారామయ్యగారు ఆహ్వానించేదాకా మాధవరావు అక్కడినుంచి కదల్లేదు.

లోపలికి వచ్చిన మాధవరావును చూడగానే, "అరే, అదేమిటి? బాగా తడిసిపొయ్యావే. నేను టవలూ, పంచే పట్టుకొస్తాను. అమ్మాయ్, నువ్వు వంట గదిలోకెళ్లి ఫ్లాస్క్‌లో పాలుండాలి పట్టుకు రావమ్మా" అంటూ అక్కడినుంచి వెళ్లిపొయ్యారు సీతారామయ్యగారు.

"అలా బెంచీమీద కూచోండి. ఇప్పుడే వస్తాను" అంటూ సావిత్రికూడా తండ్రి ననుసరించింది.

మాధవరావుకు యిదంతా వింతగా ఉంది. సీతా

రామయ్యగారు ఓచేత్తో తువ్వాలూ, మరోచేత్తో పంచే పట్టుకువచ్చి, "ముందు ఆ తడి బట్టలు విడిచి ఈ పంచె కట్టుకో బాబూ!" అన్నాడు.

మాధవరావు మొహమాటపడ్డా లాభం లేక పోయింది. సీతారామయ్యగారు బలవంతం చెయ్యడంవల్ల తడిబట్టలువిడిచి పంచెకట్టుకుని, టవలుతో తల తుడుచుకున్నాడు. సావిత్రి గ్లాసులో పాలు పట్టుకొచ్చి టేబుల్‌మీద పెట్టి, "తీసుకోండి మాధవరావుగారూ!"అంది.

మాధవరావు పాలగ్లాసు అందుకున్నాడు. పాలు చప్పరిస్తూ ఆలోచనలో పడ్డాడు. సావిత్రి తన క్లాస్‌మేట్. కాని అతడెప్పుడూ ఆమెతో మాట్లాడలేదు. తనకూ, ఆమెకూ అట్టే పరిచయంకూడా లేదు. పోతే సావిత్రి తండ్రి సీతారామయ్యగారితో తనకుపరిచయం కాదు—కనీసం చూడనయినా చూళ్లేదు. అలాంటి వ్యక్తులు తనకింత మర్యాద చేస్తున్నారంటే, ఇంత ఆప్యాయంగా ఆదరిస్తున్నారంటే మాధవరావుకు ఆశ్చర్యంగా ఉంది. 'మానవుల్లో ఇంత మంచి తనం ఉందా?' అని ప్రశ్నించుకున్నాడు. అతని కళ్లు చెమర్చినాయి.

వర్షం ఆగిన తరువాత సావిత్రివద్దా, సీతారామయ్యగారి వద్దా సెలవు తీసుకుని బయట పడ్డాడు. అతడు గుమ్మం దాటుతూంటే "అప్పుడప్పుడూ వస్తూండ బాబూ!" అన్నారు సీతారామయ్యగారు.

అలాగేనని తలఊపాడు మాధవరావు.

"మరిచిపోరు కదూ!" అంది సావిత్రి అతని కళ్లల్లోకి చూచి.

"ఊహూఁ, ఎలా మరిచిపోగలను?" అన్నాడు మాధవరావు చిన్నగా నవ్వుతూ.

వారి పరిచయం వృథాకాలేదు. ఏమీ తోచనప్పుడల్లా మాధవరావు, సావిత్రి ఇంటికి వెళ్లేవాడు. సావిత్రీ, ఆమె తండ్రీ ఆతడిని ఆహ్వానించేవారు. సీతారామయ్యగారు చాలా హుషారుగా కబుర్లు చెప్పేవారు. సావిత్రి అతనితో చాలా చనువుగా మసలుకొనేది.

సావిత్రి అందంలో అప్సరస కాకపోయినా కురూపిమాత్రం కాదు. మాధవరావుకు అన్ని విధాలా సరిపోతుంది. ఆ యిద్దరూ పెళ్లాడుతారని అందరూ అనుకున్నారు. ఆ యిద్దరూ దంపతులయితే 'చూడ ముచ్చటగా, చిలకా గోరువంకల్లా ఉంటారని మురిసిపొయ్యేవారు సీతారామయ్యగారు. సావిత్రిని గూర్చి మాధవరావూ, మాధవరావును గూర్చి సావిత్రీ కలలుగనేవారు. ఊహాసౌధాలు నిర్మించుకునేవారు. రోజులు గడిచేకొద్దీ వారి ప్రేమలు తరులతల్లా ఒకదానికొకటి పెనవేసుకుని పెరగసాగినాయి.

ఒకనాడు ఇంటివద్దనుంచి మాధవరావుపేర ఓ టెలిగ్రాం వచ్చింది. తల్లి చావుబ్రతుకుల్లో ఉందనీ, వెంటనే బయలుదేరి రావలసిందనీ పక్కింటి పంకజమ్మ టెలిగ్రాం ఇప్పించింది. టెలిగ్రాం చదువుకుని మాధవరావు నిల్చున్న చోటే కుప్పగా కూలిపొయ్యాడు.

# విజయభేరి

## రమణశ్రీ

మంచు కురిసిన రాత్రి<br>
నెత్రుతడిసిన ధాత్రి.....<br>
ఈ మంచుమల అంచులపై<br>
అరిమూకల అడుగుల జాడలలో<br>
రక్తారుణ ముద్రలు.....<br>
ఏమిటి హిమవంతా?<br>
ఏమిటీ దారుణమంతా?<br>
జాతి జాతి హృదయంలో<br>
మేల్కొన్నవి నిద్రలు!<br>
వెలుగూ చీకటి నీ<br>
వేర్పఱచే సన్నని సరిహద్దు గీతలో<br>
భారతీయ సంస్కృతీ<br>
జాతీయ సంస్కృతీ<br>
జీవం పెంచుకొన్న<br>
నవనాగరికత చిందించే<br>
రుధిరోత్తుంగ జ్వాలికలు!!<br>
శత్రు హృదయాలను<br>
దహించే కీలికలు....<br>
శాంతి గీతానికి<br>
స్నేహ సంగీతానికి<br>
నవనవోన్మేష జీవితానికి<br>
మేల్బంతులయిన<br>
జీవన వీణాతంత్రుల్ని<br>
ప్రకంపిస్తే రాదా ప్రళయం?<br>
అణువులో నిద్రిస్తున్నదా విలయం?<br>
అహింసకు అర్థం<br>
నిర్వచించగోరడం వ్యర్థం?!

* * *

నాటి మంచుకురిసి సాగసిన<br>
రాత్రి.... తుపాకి గుళ్ళతో<br>
హిమవన్నగ శిఖర సానువుల<br>
తుహిన బిందూత్కారాల<br>
జారి ప్రేలిన శత్రువుల గుండెలు<br>
చీకటి నిండిన మసి కుండలు....<br>
అరుణోదయం తూర్పున<br>
ప్రేలిన చప్పుడు<br>
భారతజాతి శ్రవఃకుహరాలలో<br>
ప్రతిధ్వనించినప్పుడు....<br>
సరిహద్దు గీత సన్నగా<br>
ఆక్రందించిన చప్పుడు...<br>
మన సైనిక శిబిరాల్లో<br>
కోలాహలం<br>
హాలాహలంలా<br>
గౌరీశంకర నీలకంఠుని<br>
గొంతుదిగక కొట్టుకలాడినట్టు<br>
జనం ప్రభంజనంలా హోరెత్తి<br>
తరతరాలవరకూ శత్రువుల్ని<br>
తరిమి తరిమి కొడతారు!

* * *

మంచు పూలు వికసించిన<br>
ఎఱ్ఱని సిందూర రక్తిమలో<br>
శత్రువులు పన్నిన వ్యూహాలు<br>
విచ్ఛిన్నమౌతాయి!<br>
పులిలాంటి చలికోరలు<br>
పగవాడి వాడికోరలు<br>
నకనకలాడించే ఆకలి<br>
తనకోసం శోకించే ఆలి...<br>
ఎదుర్కొడ్డిన<br>
శౌర్యం, ధైర్యం, స్థైర్యం<br>
తన నరనరాల దారుల్లో<br>
ప్రవహించే జాతీయత<br>
తనకండగా నిలబడిన జెండా...<br>
మృత్యువును శత్రువుపైకి పారద్రోలి<br>
వీరవికటహాసంతో<br>
గుండుకు పది తుండెలుగా<br>
జగత్తంతా మార్మోగించిన<br>
మన వీర సైనికుల రణోత్తుంగనాదం<br>
శత శతఘ్నుల్ని<br>
సహస్రాగ్నుల్ని<br>
రగిలిస్తుంది!<br>
రక్తమందారం వికసించిన<br>
తుషారం<br>
రుధిరబిందు సందోహంలో<br>
వేలాది యువవీరులు ఉరికివస్తున్నారు!<br>
మిత్రద్రోహులు<br>
మృత్యుదంష్ట్రల్లో<br>
నలిగి చస్తున్నారు!

* * *

మంచులో సరిహద్దులు<br>
చెరిపేసే దుర్బుద్ధులు<br>
ప్రకృతీ, నాగరిక ప్రపంచం<br>
కొండకోనలూ, వనధులూ, నదులూ<br>
ప్రతిఘోషిస్తున్నా<br>
దురావేశ దురాక్రమణ<br>
దురాసద ధూర్తమైన<br>
లక్షణాలు మూర్తమైన<br>
శత్రు మనఃకుహరాల్లో<br>
ప్రతిధ్వనించు<br>
పరిభ్రమించు<br>
మన సైన్యం తుపాకి గుండ్లు<br>
శత్రుతనువు నెత్రుగండ్లు—<br>
ప్రమోగించండి విజయభేరి<br>
సాగించండి జైత్రయాత్ర!<br>
కురిపించండి కనకవర్షం....<br>
విజయవీర గళసీమల<br>
అలంకరించండి<br>
స్వర్ణపుష్ప మధుమాలిక!<br>
శత్రుహృదయ జ్వలత్ కీలిక! ★

ప్రపంచానికి ఆమె శరీరాన్నమ్ముకునే వేశ్య కావచ్చు; నీచాతినీచంగా బ్రతికే కులట కావచ్చు; తనకు ఆమె తల్లి. రక్తమాంసాలు పంచి ఇచ్చిన అమ్మ. తన జన్మకు కారకురాలయిన మాతృమూర్తి. తుది ఘడియల్లోనయినా తల్లికి సేవ చేయడం తనయుడి కర్తవ్యం.

మాధవరావు ఏకాఏకిని బయలుదేరి ఇల్లు చేరుకున్నాడు. అతడు ఇల్లు చేరుకోకముందే మోహనాంగి ఇహలోకయాత్ర చాలించింది.

మోహనాంగి ఎలాంటి బ్రతుకు బ్రతికినా మంచి చావే చచ్చిందని అందరూ అన్నారు. మేడ మెట్లెక్కుతూ కాలు జారి చతికిలబడిందట. దాసదాసీలు మంచంమీదికి చేర్చారట. పరీక్ష చెయ్యడానికి వచ్చిన డాక్టరు 'ఇది పక్షవాతం' అన్నాడట. మంచమెక్కిన మూడోనాడే చెల్లుకుందట.

ఆమె ఎలాంటి చావు చచ్చినా మాధవరావు తల్లి లేనివాడయ్యాడు. కంట నీరు పెట్టుకోకుండా ఉండలేకపొయ్యాడు. ఇరుగు పొరుగు సాయంతో ఆమె దహనక్రియలు పూర్తిచేసి ఇల్లు తాళంవేసి, ఇనప్పెట్టెలోని రొక్కంతో బయలుదేరి, తాను చదువు కొనసాగిస్తున్న పట్నం చేరుకున్నాడు. అతని తల్లి మరణవార్తను విన్న మిత్రులందరూ తమ సానుభూతిని వెలిబుచ్చారు. ముఖ్యంగా సావిత్రీ, ఆమె తండ్రీ తమ సంతాపాన్ని తెలియపరిచారు.

రోజులు దొర్లుతున్నాయి. మాధవరావు చనిపోయిన తల్లిని మరిచిపోవడానికి సర్వవిధాలా ప్రయత్నించేవాడు. సాటి విద్యార్థులతోబాటు విందులూ, వినోదాలూ మొదలయిన కార్యక్రమాలలో పాల్గొనేవాడు. దసరా సెలవుల్లో మిత్రులతో కలిసి మహాబలిపురం చూడ్డానికి వెళ్లాడు. తిరిగి రావడానికి వారం రోజులు పట్టింది. ఊరు చేరుకోగానే మాధవరావు తిన్నగా సావిత్రి ఇంటికి బయలుదేరాడు. సావిత్రినీ, ఆమె తండ్రి సీతారామయ్యగారినీ కలుసుకోవాలని అతని మనసు ఉబలాటపడుతున్నది. తీరా ఇంటివద్దకు చేరుకునేసరికి అతని గుండె గతుక్కుమన్నది. ఇంటి తలుపుకు తాళంకప్ప తగిలించి ఉంది. ఇరుగుపొరుగును విచారించగా ఎక్కడికో బంధువులింటికి వెళ్లారని తెలిసింది.

కాలేజీ రేపు తెరుస్తారనగా దిగబడ్డారు సీతారామయ్యగారూ, సావిత్రీ. వారి రాకకోసం ఎదురుచూస్తున్న మాధవరావు వెంటనే వెళ్లి వారి ముందు వాలాడు. కాని, వారి వాలకం చూచేసరికి అతని తల గిర్రున తిరిగిపోయింది.

సీతారామయ్యగారు చూచికూడా పలకరించలేదు. సావిత్రి పమిటచెంగుతో కళ్లు తుడుచుకుంటూ ముఖం తప్పించి వెళ్లిపోయింది. మాధవరావు కారణం ఊహించుకోలేకపొయ్యాడు. అతనికి అక్కడ కూర్చోవడానికి మనసు రాలేదు. కాని, కారణం తెలుసుకోకుండా అక్కడినుంచి వెళ్లడానికి కూడా మనస్కరించలేదు.

ఇంతలో సీతారామయ్యగారే తిన్నగా వచ్చి మాధవరావు కెదురుగా నిల్చున్నాడు. అతని ముఖంలో పూర్వపు ఆప్యాయత లేదు. నిశితంగా కళ్లల్లోకి చూచి "మీ నాన్నెవరు?" అని ప్రశ్నించాడు.

ఆ ప్రశ్న మాధవరావు నెత్తిన పిడుగుల వర్షం కురిపించింది. అతని కళ్లు తిరిగాయి. భూమ్యాకాశాలు తల్లక్రిందులయినట్టయింది. 'మీ నాన్నెవరు? — మీ నాన్నెవరు?' అని లక్ష గొంతుక లొక్కసారిగా ప్రశ్నించినట్టయింది. ముచ్చెమటలు పోసినాయి. ఆకులా ఆపాదమస్తకం గజగజా వణికిపొయ్యాడు.

సీతారామయ్యగారికి అతని అవస్థ అర్థమయింది కాబోలు, సానుభూతి సూచకంగా ఓ నిట్టూర్పు విడిచి, "నీ మనసుకి కష్టం కలిగించడం నా అభిమతం కాదు బాబూ. కాని తప్పదు. నీవు సావిత్రిని మరిచిపోవాలి. ఆమె కోసం నీ విక్కడికి రావడం నా కిష్టంలేదు. మీ పెళ్లి జరగడానికి వీల్లేదు" అన్నారు.

మాధవరావు కుర్చీలోంచి లేచి బయటికి నడిచాడు. అతి ప్రయాసతో తన గదిలోకి చేరుకున్నాడు. మంచంమీద బోరగిల పడుకుని పసిపిల్లవాడికిమల్లే ఏడ్చాడు. ప్రపంచం తన్ను చూచి నవ్వుతున్నట్టూ, తన పరోక్షంలో తన్ను గూర్చే గుసగుస లాడుతున్నట్టూ అనుకునేవాడు.

'నేనెందుకీ పాప పంకిలంలో పుట్టాను? నన్నెందుకీ ప్రపంచం అసహ్యించుకుంటాంది? నేను చేసిన తప్పేమిటి? ఒకరు చేసిన తప్పుకి మరొక రెందుకు శిక్షింపబడాలి? నాలాంటి అభాగ్యుల కీ ప్రపంచంలో తావు లేదా? అపహాస్యాలతో, అవమానాలతో క్రుంగి కృశించి పోవలసిందేనా?' మాధవరావు ఒంటరిగా కిటికీ వద్ద కూర్చుని, శూన్యంలోకి చూస్తూ, గంటల తరబడి ఆలోచిస్తూ ఉండేవాడు.

వేళకు తిండిలేదు. స్నానం లేదు. మంచి బట్టలు తొడుక్కునేవాడు కాడు. కాలేజీకి వెళ్లడం మానేశాడు. పిచ్చి పిచ్చిగా ఆలోచిస్తూ గదిలోనే ఉండిపొయ్యేవాడు. అతనిలో అకస్మాత్తుగా కలిగిన ఈ మార్పుకు కారణం తెలుసుకోవాలని అతని మిత్రులు ఎంత ప్రయత్నించినా ప్రయోజనం కనిపించలేదు.

వారం రోజులు గడిచిపోయినాయి. ఆ రోజు సాయంత్రం మాధవరావు తన గదిలో ఒంటరిగా కూర్చుని ఆలోచిస్తున్నాడు. అతని బుర్రలో మెరుపులా ఓ ఆలోచన మెరిసింది. 'అవును. అంతే! అంతకంటే మార్గాంతరం లేదు' అనుకున్నాడు. 'నిజం దాగదు. నేనెక్కడికెళ్లినా నా నీడ నా వెంట రాక తప్పదు. ఈ జన్మకిక ముక్తి లేదు. ఈ కుళ్లులో, ఈ దుర్గంధంలో, ఈ అపహాస్యాల మధ్య నేనీ బ్రతుకు బ్రతకలేను. ఈ బాధలను భరించలేను. ఆత్మహత్యకంటే గత్యంతరం లేదు' — అని నిశ్చయించుకున్నాడు.

గదిలోంచి బయట పడ్డాడు. ఊరిబయట, వంతెన వద్దకు చేరుకున్నాడు. వంతెన క్రింద జీవనది సుళ్లు తిరుగుతూ, నురుగులు కక్కుతూ ప్రవహిస్తున్నది. జీవనది ప్రవాహ ఘోష మృత్యు ఘోషలా వినిపిస్తున్నది. ఈ క్షణమో, మరుక్షణమో అతని శరీరం ఆ నదీమతల్లి గర్భకుహరంలో తల దాచుకోబోతున్నది. ఈ సంఘంలోని కుళ్లుకూ, కుత్సితాలకూ, అపహాస్యాలకూ, అవమానాలకూ అతడు దూరం కాబోతున్నాడు.

* * *

గుండెలు తోడే ఆ నిశ్శబ్ద నిశీథంలో అడుగుల చప్పుడు వినిపించేసరికి మాధవరావు ఉలిక్కిపడ్డాడు. మసకచీకట్లో, అతనికి అల్లంత దూరంలో, ఏదో మానవాకారం తారట్లాడుతున్నది. అతనిగుండె 'ఝల్లు'మన్నది. 'ఎవరీవ్యక్తి? ఈ సమయంలో, ఇక్కడ ఏంచేస్తున్నట్టు?' కళ్లు చించుకుని చూడసాగాడు. ఆ మానవాకారంవంతెన పిట్టగోడ నెక్కడానికి ప్రయత్నిస్తున్నది. 'ఎందుకు? కొంపతీసి నాలాగే ఆత్మహత్య చేసుకోవడానికి కాదుకదా?'



సీతారాములు

చిత్రం—వీరిశెట్టి అచ్యుతరావు (పుల్లేటికుర్రు)

ఎవరో వీపుమీద చరిచినట్టయింది. ఆలసిస్తే పరిస్థితులు విషమించవచ్చు. ఆ వ్యక్తి అప్పటికే పిట్టగోడమీది కెక్కేసింది. మాధవరావు అనుకోకుండానే "ఆగు!" అని అరిచాడు. అడుగు ముందుకేసి, ఒక్క అంగలో ఆ వ్యక్తి వద్దకు చేరుకున్నాడు. "ఎవరు నువ్వు? ఏమిటీ అఘాయిత్యం?" అంటూ, ఆ వ్యక్తి రెండు రెక్కలూ పట్టుకుని క్రిందికి లాగాడు.

ఆ వ్యక్తి వయసులోఉన్న ఓ అందమయిన స్త్రీ. మాధవరావు ఎప్పుడూ ఏ స్త్రీనీ అలా ముట్టుకోలేదు. అంత దగ్గరగా నిల్చోలేదు. అందుచేత వెంటనే ఏదో తప్పుచేసినవాడికిమల్లే వెనక్కు తగ్గి "క్షమించండి! మీరు తొందరపడు

తున్నారు" అన్నాడు.

ఆమె నిర్ఘాంతపోయింది. స్థాణువులా నిల్చుని అతనికేసే చూస్తూ ఉండిపోయింది. వెంటనే ఆమె కళ్ళు అశ్రుపూరితాలయినాయి. కన్నీటి బిందువులు చెక్కిళ్లమీదుగా జారిపోయినాయి. పెల్లుబికే దుఃఖాన్ని బలవంతాన అపుకుంటూ "నన్నాపకండి! నేను తొందరపడడం లేదు. బాగా ఆలోచించుకునే యీ పనికి పూనుకున్నాను. నేనీ ప్రపంచంలో బ్రతకలేను. ఈ బాధలను భరించడం కంటే చావే నయం" అంటూ వెక్కివెక్కి ఏడవసాగింది.

ఆమెకు పాతికేళ్ళు కూడా ఉండవు. నిండు చూలాలు. ఆమెను చూస్తుంటే మాధవరావు గుండె తరుక్కుపోతున్నది.

జీవిత మాధుర్యాన్ని అనుభవించవలసిన యీ వయసులో యీమెకు జీవితంమీద విరక్తి పుట్టడానికి కారణమేమిటో? ఆత్మహత్యా ప్రయత్నానికి దారితీయవలసిన అవసరమేమొచ్చిందో? తెలుసుకోవాలనుకున్నాడు మాధవరావు.

"మీరేదో బాధల్లో ఉన్నట్టున్నారు. జీవితం మీద విరక్తిపుట్టి ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారు. కాని మీరు చేస్తున్నది ఎంతవరకు సవ్యమయిందో ఆలోచించుకుని ఉంటే మీరీ నిర్ణయానికి వచ్చి ఉండేవారు కారు. మీ మనోవ్యథకు మీ ప్రవర్తనే కారణమయితే మీరిదివరకే పశ్చాత్తాప పడి ఉంటారు. స్వయంకృతాపరాధానికి పశ్చాత్తాపంకంటే శిక్ష లేదు. మీ మనోవ్యథకు కారణం మీరుకాక, మరొకరై ఉంటే మీరు శిక్ష ననుభవించడంలో అర్థమేలేదు. ఆత్మహత్యకు పూనుకోవడం పిరికివాళ్ల లక్షణం. పిరికివాళ్లని చూస్తే, ఎవరికయినా లోకువే. లోకానికి భయపడి వెన్నుజూపితే కుక్కలా వెంటబడుతుంది. తరుముతుంది. రాళ్ళు రువ్వుతుంది. ఎదురు తిరిగితే తోక ముడుచుకుని వెనక్కి తిరిగి పారిపోతుంది. చచ్చి మీరు సాధించేదేమీ లేదు. ఆత్మహత్య మహాపాపమంటారు. మీరు ఒక్క ఆత్మహత్యనే కాదు, భ్రూణహత్యకి కూడా పూనుకుంటున్నారు. ఏ తల్లయినా తన పాపలకోసం తన ప్రాణాలనయినా ఒడ్డడానికి సిద్ధపడుతుంది కాని, మీలా చంపుకోవడానికి ప్రయత్నించదు."

ఆమె ఉలిక్కి పడ్డది. ఆమెలోని మాతృత్వం ఒక్కసారిగా విజృంభించింది. ఆపాదమస్తకం గజగజలాడిపోయింది.

"అవును. నా పాపను నేను చంపుకోను. చంపుకోలేను" అని బిగ్గరగా అరిచి, నిల్చున్న చోటనే నేలకూలింది. మాటా పలుకూ లేకుండా బిగుసుకు పోయింది.

మాధవరావు కంగారు పడిపోయ్యాడు. చీకట్లో తడుముకుంటూ వంతెన దిగి, చేతి రుమాలు తడుపుకుని వచ్చి ఆమె ముఖంమీద నీళ్ళు చల్లి, తడి రుమాలుతో తుడిచాడు. ఆమె మెల్లగా కళ్ళు తెరిచింది. మాధవరావు గుండెలు కుదుటబడ్డాయి. ఆమెకు ధైర్యంచెప్పి మెల్లగా నడిపించుకుని ఊళ్ళోకి చేరుకున్నాడు.

దారిలో ఆమె తన జీవితగాథను క్లుప్తంగా వివరించింది: ఆమె పేరు సరోజ. ఎదురింటి అబ్బాయి ఆనందరావు అందగాడు. సినిమా పాటలు చక్కగా పాడగలడు. పోజులు వెయ్యడంలో అతని కతనే సాటి. సరోజను మురిపించి మనసును దొంగిలించాడు. లేపుకుపోయి ఆ పట్నంలో కాపురం పెట్టాడు. ఆరు మాసాలపాటు అందాల నందన వనంలో విహరింపజేశాడు. అమ్మాయి ఒంటిమీది నగలన్నీ అయిపోగానే అకస్మాత్తుగా అంతర్ధానమయ్యాడు.

సరోజ వీధిని పడింది. పక్కింటి పైడమ్మ సాయంతో ఎదురింటి ఆయనకు లొంగిపోయింది. ఇష్టం లేకపోయినా, పొట్టకోసం ఆయనకు శీలాన్ని తాకట్టు పెట్టింది. ఆయన పెద్ద మనిషి! ఊరెళ్ళిన తన కుటుంబం ఇల్లు చేరుకోగానే, గుట్టు బయటపడకుండా మకాం మార్చివేశాడు.

సరోజ మళ్లీ అనాథ అయింది. పరోపకార బుద్ధిగల పైడమ్మ, సరోజకు ఎన్ని సలహాలిచ్చినా ప్రయోజనం లేకపోయింది. ఫలితంగా పస్తులు పడుకోవలసి వచ్చింది. చివరికి పైడమ్మ సలహా పాటించక తప్పలేదు. శరీరాన్ని అద్దెలకిచ్చి పొట్ట పూడ్చుకోవడం బాధాకరంగా ఉన్నా గత్యంతరం కనిపించలేదు.

సరోజకు నెలతప్పింది. సరోజ యీవిషయం ఎవరికీ చెప్పలేదు. నాలుగయిదు మాసాలు గడిచే వరకూ పైడమ్మ అసలు విషయం పసికట్టనే లేదు. పసికట్టిన పైడమ్మ సరోజను చీవాట్లు పెట్టింది. ఇప్పటికయినా మించిపోయింది లేదు; నేను చెప్పినట్లు చెయ్యమంది. కాని, సరోజ ఒప్పుకోలేదు. పైడమ్మకు కోపం వచ్చింది. సరోజతో మాట్లాడ్డం మానేసింది.

సరోజకు నెలలు నిండేకొద్దీ గిరాకీలు తగలడం లేదు. ఇప్పుడు తన ముఖం చూచేవాళ్ళే లేరు. అంత క్రితం సంపాదించి దాచుకున్నదీ అయిపోయింది. చెవుల్లోవీ, ముక్కుల్లోవీ కూడా హరించుకుపోయినాయి. ఇక గడిచేమార్గం కనిపించలేదు. అద్దె యివ్వలేదని ఇంటి యజమాని ఇల్లు ఖాళీ చెయ్యమన్నాడు. వెచ్చాలకొట్టువాడు పాత బాకీ చెల్లించనిదే ఒక్క వస్తువు ఇవ్వనన్నాడు. ఎంత అభిమానం చంపుకున్నా చిల్లికానీ అప్పు పుట్టలేదు. మూడు రోజులుగా పస్తులతో మాడుతున్నది.

గతమంతా ఒక్కసారి నెమరువేసుకుంది. కన్నీరు మున్నీరుగా ఏడ్చింది. జీవితంమీద విరక్తి పుట్టింది. ఆత్మహత్య చేసుకోవడానికి బయలుదేరింది.

సరోజ జీవితగాథను విన్న మాధవరావు బరువుగా నిట్టూర్చాడు. అతని హృదయం జాలితో నిండిపోయింది. సరోజను తన గదిలో

మీరు చదివారా?



కథా నాయకుడి కథ

నాగేశ్వరరావు జీవితచరిత్ర

రచన

ముళ్లపూడి వెంకటరమణ

నాగేశ్వరరావు నటించిన 100 చిత్రాల చిత్రాలూ మరొకయాభై ఫొటోలూ, బొమ్మలతో

వెల 3 రూపాయలు

మీ వూరి ఏజంటునడిగి లేదా మాకు రాయండి

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్

రాష్ట్రపతి రోడ్ సికిందరాబాద్

కూర్చోబెట్టి, పక్కింటి కుర్రాడిచేతికి ఫ్లాస్కూ, డబ్బులూ యిచ్చి హోటలుకు పంపి, అతని రాక కోసం ఎదురుచూస్తూ వీధి గుమ్మం వద్ద నిల్చుని ఆలోచిస్తున్నాడు: 'ఏమిటిదంతా? జీవితంమీద విరక్తిబుట్టి ఆత్మహత్య చేసుకునేందుకు వెళ్లిన నేను యీమెనెందుకు రక్షించాను? ఇప్పుడు నేనేం చెయ్యాలి? ఈమె భవిష్యత్తేమిటి?'

దీర్ఘంగా ఆలోచిస్తూ నిల్చున్న మాధవరావు ఒక్కసారి ఉలిక్కిపడ్డాడు. తన గదిలోంచి బాధగా, హృదయ విదారకంగా ఆమె మూలుగుతున్నది. మాధవరావు కంగారుగా గదిలోకి పరుగెత్తాడు. ఆమె బాధ పడుతున్నది. మెలికలు తిరిగి పోతున్నది. అతనికి ఏంచెయ్యాలో తోచడం లేదు. కాలుగాలిన పిల్లిలా వరండాలో పచార్లు చెయ్యసాగాడు.

కాఫీకోసం వెళ్లిన పక్కింటి కుర్రాడు ఫ్లాస్క్ పట్టుకు వచ్చాడు. ఆమె అవస్థను అర్థం చేసుకుని "డాక్టర్‌గారిని పిలుచుకురానా అండీ?" అని అడిగాడు. అప్పటిదాకా మాధవరావుకు ఆ విషయం తోచనేలేదు.

"అవునోయ్. వెంటనే వెళ్లి పక్కవీధిలో ఉన్న లేడీ డాక్టర్ శారదాంబగార్ని వెంటపెట్టుకురా" అన్నాడు మాధవరావు. పక్కింటికుర్రాడు

## ప్రతిబింబం

వెళ్లాడు.

పది నిమిషాలు దాటినాయి. లేడీడాక్టర్ శారదాంబ కారు ఇంటి ముందు ఆగింది. మాధవరావు ఆత్రంగా ఆమె కెదురు వెళ్లాడు.

లేడీడాక్టర్ ఆమెను పరీక్షచేసి వెంటనే తన నర్సింగ్ హోంకు తీసుకువెళ్లింది. రాత్రి పన్నెండు గంటలకు సరోజ ఓ చక్కటి మగబిడ్డను తీర్థమాడింది. అంతదాకా కాలుగాలిన పిల్లిలా వరండాలో పచార్లు చేస్తూన్న మాధవరావు గుండె కుదుటపడలేదు. లేడీడాక్టర్ వద్ద సెలవు తీసుకుని మాధవరావు తన గది చేరుకున్నాడు. హాయిగా, నిశ్చింతగా నిద్రపొయ్యాడు.

తెల్లవారగానే కాలకృత్యాలు తీర్చుకుని 'నర్సింగ్ హోమ్'కి బయలుదేరాడు. మంచం మీద వెల్లకిలా పడుకుని పడకప్పుకేసిచూస్తూ ఆలోచిస్తూన్న సరోజ మాధవరావును చూడగానే చిరునవ్వుతో ఆహ్వానించింది.

పెదవులు నల్లబడినా, చెక్కిళ్లు పాలిపోయినా ఆమె అందంగానే కనిపిస్తున్నది. ఆమె కళ్లు ఆందంగా మెరిసిపోతున్నాయి. ఆ క్షణం దాకా మాధవరావు ఆమె అంత అందంగా ఉంటుందన్న విషయం గుర్తించనే లేదు.

"మీకు నా కృతజ్ఞత ఎలా తెలుపుకోవాలో అర్థం కావడం లేదు" అంది సరోజ. ఆమె కళ్లు కృతజ్ఞతతో ఆర్ద్రమయ్యాయి.

మాధవరావు హృదయం ఉప్పొంగిపోయింది. ఒక 'మంచి పని' చేశాననే భావంతో తృప్తిగా ఊపిరి పీల్చుకున్నాడు.

సరోజ మంచం ప్రక్కనే తొట్టిలో పడుకుని నిద్రపోతున్న కుర్రవాడు చూడ ముచ్చటగా ఉన్నాడు. అచ్చం తల్లి పోలికే! మాధవరావు ఆబిడ్డకేసే చూస్తూ నిల్చున్నాడు. ఇంతలో డాక్టర్ అక్కడికి వచ్చింది. "మిస్టర్ మాధవరావ్, ఒంట్లో ఏమీ లేకపోతే మీరు మీఆవిడ్ని ఆదివారం నాటికి తీసుకు వెళ్లవచ్చు" అంది.

మాధవరావు ఉలిక్కిపడ్డాడు. అప్రయత్నంగానే సరోజ ముఖంలోకి చూచాడు. ఆమె ముఖంలో ఎలాంటి మార్పూ కనిపించకపోవడం అతనికి ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆమె తన భార్య కాదన్న విషయం చెబుదామనుకున్నాడు. అప్పటికే డాక్టర్ అక్కడినుంచి వెళ్లిపోయింది. అతని నోటికి తాళం పడింది. ఏదో తప్పుచేసినవాడికి మల్లే బాధపడుతూ అక్కడినుంచి బయటికి నడిచాడు.

ఆత్మహత్య చేసుకో నిశ్చయించుకున్న తాను మరో ప్రాణిని ఆ ప్రయత్నంనుండే కాపాడడం, ఆమె తల్లి కావడం, అందరూ ఆమెకూ, తనకూ లేనిపోని సంబంధాన్ని అంటగట్టడం, అంతా వింతగా ఉంది మాధవరావుకు. తనకు ఆమెమీదూ ఎలాంటి భావమూ లేదు. కానీ, ఆమె భవిష్యత్తు తనమీదనే ఆధారపడి ఉందన్న విషయం అతనికి తెలుసు. అయితే ఏం చెయ్యాలో అతనికి తోచడంలేదు. ఏ నిర్ణయానికీ రాలేకపోతున్నాడు. ఏ బాదరబందీ లేకుండా, ప్రపంచానికి దూరంగా బ్రతుకుతున్న తనకు యీ జంఝాటాన్నెందుకు తగిలించాడో దేవుడు? అతనికి అర్థం కావడంలేదు.

ఆ రోజు ఆదివారం. ఆ రోజే తాను సరోజనూ, ఆమె బిడ్డనూ 'నర్సింగ్‌హోం' నుంచి తన గదికి తీసుకురావలసిన రోజు.

మాధవరావు కాలకృత్యాలు తీర్చుకుని మెల్లగా నర్సింగ్‌హోంకేసి బయలుదేరాడు. అతడు నర్సింగ్‌హోమ్ గుమ్మంలోకి అడుగు పెట్టగానే ఒక నర్సు అతని కెదురుగా వచ్చి, సరోజకు ఒంట్లో బాగాలేదనీ, ఆ రోజు ఇంటికి తీసుకుపోవడం వీలుకాదనీ చెప్పింది.

మాధవరావు సరోజ గదిలోకి చేరుకున్నాడు. సరోజ జ్వరంతో బాధపడుతున్నది. అంత జ్వరంలోకూడా ఆమె కళ్లు విప్పి అతనికేసి ఆప్యాయంగా చూచింది. చిరునవ్వుతో పలకరించింది.

మాధవరావు అనుకోకుండానే ఆమె నుదుటి మీద చెయ్యి వేశాడు. జ్వరం పేలిపోతున్నది. "అబ్బ!" అంటూ అతడు చెయ్యి తీసివేశాడు

## వారఫలాలు

( 40 వ పేజీ తరువాయి)

సక్రమంగా నెరవేరుతవి. విద్యార్థులకు ప్రోత్సాహం లభిస్తుంది. సంఘ కార్యాలలో పాల్గొంటారు. కుటుంబంలో పిల్లల ఆరోగ్యం అంతబాగుండదు. స్థలం మార్పుకు చేయు యోచనలు మంచివికావు.

### మకరం

**(ఉ. షా. 2 3 4పా., శ్రవ, ధని 1, 2పా.)**

కలిసిరాని కాలంగా తోస్తుంది. శ్రమపడిన విషయాలలో ఫలితం అందుకునేవరకు సందేహంగానే ఉంటుంది. కాని మీ న్యాయమార్గమే మీకు తోడ్పడుతూ ఏవిధమగు కొరతా లేకుండా ముందుకు నడుపిస్తుంది. అవసర సమయాలలో అండగా నిలబడే స్నేహవర్గం లభిస్తుంది. వృత్తి వ్యాపారాలలో ఎదురుచూడని మార్పులు వస్తవి. శక్తికిమించి శ్రమచేయవలసి వస్తుంది. మీ బాధ్యతను నిర్వహించుటలో పొరపాట్లు రాకుండా చూచుకొంటూ ఉండాలి. కుటుంబంలో ప్రత్యక్షంగా జరిగే అపకారం లేకపోయినా, సామాన్య ఇబ్బందులు, స్వల్ప అనారోగ్యాలు వెంబడిస్తూనే ఉంటవి. అన్నిటికీ ఓర్పు మిగుల అవసరం.

### కుంభం

**(ధని 3,4 పా ,శత. పూ. భా. 1. 2, 3 పా.)**

ప్రస్తుతం మీరు అనుకునేదానికి, జరిగేదానికి కొంత వైరుధ్యం కనుపిస్తుంది. ఏ విషయంలోనూ తొందరపడి ఒక నిర్ణయానికి రాకూడదు. మార్పునుబట్టి మీ విధానాలను మలపుకొంటూ ముందుకు సాగాలి. సంబంధం లేని కార్యకలాపాలు అడ్డువస్తూ వృత్తి వ్యాపారాలలో కార్యభారం పెరుగుతుంది. కొలది మార్పులతో చేసిన పనినే తిరిగి చేయవలసి వస్తుంది. ఉద్యోగములలో కొందరికి బదిలీ కాగల పరిస్థితులు సంభవిస్తవి. కుటుంబంలో స్వల్ప అనారోగ్య కారణాలతో అదనపు ఖర్చులు ,అధికమవుతవి. ఎన్ని అంతరాయములు సంభవించినా దైవానుగ్రహమున హానిచేయక తొలగిపోతుంటవి.

### మీనం

**(పూ. భా. 4 పా., ఉ భా., రేవతి.)**

గ్రహబలం బావుంది. తలచినపనిని ధైర్యంతో సాధించగలుగుతారు. సంఘంలో, అధికార వర్గంలో మీ మాటకు గౌరవం, వ్యవహారానుకూలం లభిస్తవి. విశ్రాంతి లేనికారణంగా ఆరోగ్యం లోపించే అవకాశాలు ఉన్నవి. ప్రయాణాలలో యంత్రములను, వాహనములను వినియోగించుటలో జాగ్రత చూపవలసిన సమయం. నూతన వ్యాపార పెట్టుబడుల గూర్చి విస్తారంగా మీ ధనం వ్యయమవుతుంది. కాని, అందుకు తగిన ప్రయోజనం కనుపిస్తుంది. దైవికంగా వృత్తివ్యాపారాలలో కలిసి వస్తుంటే, చూచి సహించలేని అసహనపరులు కొందరు సిద్ధమవుతుంటారు. అట్టివారిని దగ్గరకు చేరదీయకండి. శుభసంతోష కార్యాలలో పాల్గొంటారు. ★

కంగారుగా.

"మరేం ఫరవాలేదులెండి! త్వరలోనే నయమైపోతుంది" అంది సరోజ, అతని చేతిని తన చేతిలోకి తీసుకుంటూ. ఆ కళ్ళు చెమర్చినాయి. మాధవరావు ఆమెను వారించలేదు. స్తబ్ధుగా నిల్చుండిపొయ్యాడు.

ఆ రాత్రి మాధవరావుకు సరిగ్గా నిద్రపట్ట లేదు. 'సరోజెవరు? నేనెవరు? ఆమె జ్వర పీడితురాలైతే నేనెందుకు బాధపడాలి? ఆమెకు నామీద ఉన్న అభిప్రాయం ఎలాంటిది? ముమ్ముందు జరగవలసిందేమిటి?' అని ఆలోచిస్తూ ఉండిపొయ్యాడు. ఆలోచించి ఆలోచించి, చివరికి అతని బుర్ర బండబారిపోయింది. ఎప్పుడు కన్ను కొరికాడో అతనికే తెలీదు. మరునటి రోజు అతడు నిద్ర లేచేసరికి బాగా ప్రొద్దెక్కింది. గబగబా కాలకృత్యాలు తీర్చుకుని నర్సింగ్ హోమ్‌కు బయలుదేరబోతుండగా, సరోజ చావుబ్రతుకుల్లో ఉందని కబురు వచ్చింది. మాధవరావు కంగారుగా నర్సింగ్ హోమ్‌కు బయలుదేరాడు. అతడు అక్కడికి చేరుకునేసరికి పరిస్థితులు విషమించిపోయినాయి. సరోజ ప్రాణవాయువులు అనంత వాయువుల్లో కలిసిపోయినాయి.

మాధవరావు హృదయం విలవిల లాడిపోయింది. అతని కళ్ళల్లోంచి అశ్రువులు రాలాయి. ఆత్మీయుల్ని పోగొట్టుకున్నవాడికి మల్లే విలపించసాగాడు.

వెంటనే ఎవరో వీపుమీద చరిచినట్టయింది. 'ఎవరామె? ఆమెకోసం ఎందు కేడుస్తున్నావ్?' అని ఎవరో ప్రశ్నించినట్టయింది.

'అవును, నేనెవరు? ఆమెవరు? ఆమెకూ, నాకూ ఉన్న బంధుత్వమేమిటి? ఆమె చనిపోతే నేనెందు కేడవాలి? నా హృదయం ఎందుకు బాధపడాలి?' అని తన్ను తాను ప్రశ్నించుకున్నాడు.

'ఆమె దారిలో కనిపించి, తన దారంట తాను వెళ్ళిపోయింది. ఆమెకోసం నేను బాధపడ నవసరంలేదు. ఆమె దహనక్రియలకు చెయ్యవలసిన ఏర్పాట్లు చేసి నా బాధ్యత నేను తీర్చుకుంటాను. నా చేతులు కడుక్కుంటాను. నా దారంట నేను వెళతాను' అనుకున్నాడు.

వెంటనే తన నిర్ణయం గుర్తుకు వచ్చింది. ప్రపంచంలో అందరూ తనకేసే చూస్తున్నట్టు, నవ్వుతున్నట్టు, అపహాస్యం చేస్తున్నట్టు అనిపించింది. బాధగా నవ్వుకున్నాడు. 'ప్రపంచంలో చోటులేని నాకు ఈ బాదరబందీ ఏమిటి?' అనుకుంటూ బరువుగా నిట్టూర్చాడు.

తొట్టెలోని కుర్రాడు కెవ్వుమని ఏడ్చాడు. 'మరి, నామాటేంచేశావ్?' అని సవాల్ చేసినట్టుందా ఏడుపు.

'మరేం ఫరవాలేదు. లోకంలో ఎంతమంది అనాధలు, తల్లిదండ్రులులేని పిల్లలు బ్రతకడం లేదు? ఎన్ని అనాధ శరణాలయాలు లేవు? జరిగిందంతా చెబితే ఈ డాక్టరమ్మే బిడ్డను అనాథ శరణాలయానికి చేర్చే ప్రయత్నం చెయ్యగలదు' అనుకున్నాడు.

ఇంతలో 'ఆయా' వచ్చి కుర్రాణ్ణి తొట్లోంచి తీసుకుని, "ఎందుకు బాబూ ఏడుస్తావ్? అదుగో మీ నాన్నగారు. ఏడవకమ్మా, ఏడవకు" అంది సముదాయిస్తూ. మాధవరావు గుండెలో ఎవరో గునపాలు దించినట్టయింది. 'నేను ఆ కుర్రాడికి తండ్రినా?' అని ప్రశ్నించుకున్నాడు.

ఆ పాపడు పెరిగి పెద్దవాడయినట్టు, చదువుకుని ప్రయోజకుడయినట్టు, తనలాగే ఓ అందమయిన అమ్మాయిని ప్రేమించినట్టు, ఆ అమ్మాయి తండ్రి ఆ కుర్రాణ్ణి మీ తండ్రెవరని ప్రశ్నించినట్టు ఊహించుకున్నాడు. అతని శరీరం ఆపాదమస్తకం ఆకులా గజగజ లాడిపోయింది. నవనాడులూ క్రుంగిపోయినాయి. ముచ్చెమటలు పోసినాయి. భూమ్యాకాశాలు తల్లక్రిందులయినట్టయింది.

'ఈ పాపడుకూడా నాలాగే అవమానాలతో, అపహాస్యాలతో క్రుంగి, కృశించిపోవలసిందేనా?' అని ప్రశ్నించుకున్నాడు. ఆ పాపడు తన వ్యక్తిత్వానికి ప్రతినిధిలా, తన జీవితానికి ప్రతిబింబంలా, తన జీవిత ఘోషకు ప్రతిఘోషలా కనిపించాడు.

మాధవరావుకు ఏదో జ్ఞానోదయమయినట్టయింది. అతని ముఖం వికసించింది. కళ్ళు ఆత్మవిశ్వాసంతో మెరిసిపోయినాయి. ధీమాగా తల పైకెత్తి అడుగు ముందుకు వేశాడు. ముందుకు వంగి ఆ బిడ్డను ఆయా చేతుల్లోంచి అమాంతం లాక్కుని "ఈ పాపడు నా బిడ్డ! ఈ పాపడికి తండ్రిని నేను! నా బాబుకోసం నేను బ్రతుకుతాను! నా ప్రాణాలనయినా ఇస్తాను. ఎవరూ నా పాపకేసి వ్రేలెత్తి చూపడానికి వీల్లేదు!' అని బిగ్గరగా అరుస్తూ హృదయానికి హత్తుకున్నాడు. గుండెలమీంచి పెద్ద బండను దించి క్రిందపెట్టినట్టు తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు.

అప్పుడే అక్కడికి వచ్చిన లేడీడాక్టర్, అంతక్రితం అక్కడ నిల్చునిఉన్న ఆయా— ఇద్దరూ అతని మాటలకు అర్థం తెలీక ఒకరి ముఖా లొకరు చూచుకున్నారు. ★


నానాటికీ
వృద్ధిపొందే
సెక్యూరిటీలలో
మదుపు పెట్టండి

చర్మశుభ్రతకు

నిక్సోడెర్మ్ (NIXODERM)ను రాసినచో మొటిమలు మాయమగును. నేటి రాత్రి నిక్సోడెర్మ్ (NIXODERM) వాడి చూచినచో చర్మము మృదువుగాను, నాజూకుగాను శుభ్రపడునని గమనించగలరు. మొటిమలు, కురుపులు, ఎర్రని మచ్చలు, దురద, తామర మొదలగువాటికి కారణభూతమగు క్రిమి జాలమును శాస్త్రోక్తముగా తయారైన నిక్సోడెర్మ్ (NIXODERM) సంహరించును. చర్మపురంధ్రములలో దాగియుండు వేరువేరు క్రిమి జాలమును తొలగించని ఎడల మీ చర్మవ్యాధులు నివారించవు. మీ మొటిమలను నిశ్చయముగా పోగొట్టి చర్మమును మృదువుగాను, నాజూకుగాను శుభ్రము చేయు నిక్సోడెర్మ్ (NIXODERM)ను నేడే మీ కెమిస్టు వద్ద కొనండి.




మాలతీ చందూర్ గారి
అల్లికలు, కుట్లు
"ప్రమదావనం" నుంచి పునర్ముద్రితం

దాదాపు 175 బొమ్మలతో, డిజైనులతో, త్రివర్ణముఖచిత్రంతో ఆకర్షణీయమైన ముద్రణతో అఖిలాంధ్ర వనితా లోకమును తన్మయ పరుస్తున్న పుస్తకం. వెల రూ. 7_50. పోస్టేజీ అదనం. పూర్తి కాలికో బైండుతో లైబ్రరీ ఎడిషన్ వెల రూ. 10_00. ఏ ఎడిషన్ కావాలో స్పష్టంగా వ్రాయండి. మా యితర ప్రచురణలు : మాలతీ చందూర్ గారి వంటలు పిండి వంటలు 1 భాగం రు. 3_00; 2 భాగం రు. 2_00; అందాలు అలంకారాలు రు. 2_50. బుజ్జాయిగారి బొమ్మల పుస్తకాలు : నవ్వుల బండి రు. 0.75 (డుంబు కొత్త బొమ్మలు). పాత బంగళా_బొమ్మల డిటెక్టివ్ కథ రు. 0.75; డుంబు ( హాస్య చిత్రాలు ) 0.75.

నవయుగ పబ్లిషర్స్
పోడవరపు దేవరాజుగారి వీధి.
(అలంకార్ సత్రానికి ఎదురుగా) విజయవాడ-2.